నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 16 అక్టోబర్ 2024
పేజీలు 8

### బియ్యం అక్రమ రవాణాపై

# ఉక్కుపాదం

- పరిటాల రైస్ మిల్లులో మంత్రి నాదెండ్ల తనిఖీ
- 100 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



**కంచికచర్ల, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ గణపతి రైస్ మిల్లులో అక్రమంగా నిలవకుండా రేషన్ బియ్యాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలో పట్టుకున్నారు. మిల్లులో నిల్వ ఉన్న బియ్యం బస్తాలను అధికారులు గుర్తించారు. పేద ప్రజల ఆహార భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. పేదల ఆహారం కోసం అందించే రేషన్ బియ్యం అక్రమార్కులకు వ్యాపార వస్తువుగా మారి కాసులు కురిపిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని ఇతర బియ్యంతో కలుపుతూ ఎక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు.. అందులో భాగంగా నేడు మిగతా 2లో

### క్రమశిక్షణ, దేశభక్తి..

# పెంపొందించుకోవాలి

రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బాల్యం నుండి క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్ ను మంగళవారం మంత్రి సందర్శించి ఎన్సీసీ క్యాడేట్లకు యూనిఫాం పంపిణీ గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్సీసీ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం అలవడుతుందని, మాతృభూమికి సేవ చేసే అవకాశం కలుగుతుందన్నారు. దేశ నాయకులలో ఎంతోమంది ఎన్సిసి ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశానికి ప్రజలకు సేవ చేసి కీర్తి గడించిన వారేనని అన్నారు. స్థానిక నాయకులు బండి రామకృష్ణ 2

### పైలెట్ ప్రాజెక్టుగా 6 కేటగిరీలకు

# ఋణ సదుపాయం

### ప్రజలకు ఋణ సదుపాయం సులభతరం చేయండి

### వీఎంసీ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నేషనల్ అర్బన్ లవ్లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 క్యాటగిరిలో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు ఋణ సదుపాయం కల్పించేందుకు పైలట్ ప్రాజెక్ట్‌గా విజయవాడ, విశాఖపట్నంను మిగతా 2లో...



### ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థల సమగ్ర అభివృద్ధికి

# నిధులు మంజూరు

- గుండేరు, రత్నకోడు సహా డ్రైనేజీల అభివృద్ధికి రూ.3కోట్ల 7లక్షల 17 వేలు
- ఇరిగేషన్ రంగంలో అభివృద్ధి పనులకు రూ.2కోట్ల 83 లక్షల 15 వేలు మంజూరు
- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

వివరాలు 2లో...



### పేదల పక్షాన నిలిచే ప్రభుత్వం

# కూటమి

వివరాలు 2లో

### పీఎం సూర్యఘర్ అమలులో

# వేగాన్ని పెంచాలి

- నిర్ణీత లక్ష్యాన్ని సాధించాలి
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

7



(మొదటిపేజీ తరువాయి)

## క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించుకోవాలి



మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి చిరంజీవి కూడా ఎన్సిసి శిక్షణ ద్వారా కఠోర శ్రమ అలవర్చుకున్న వారేనని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యువీ కృష్ణమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, 9వ డివిజన్ ఇంచార్జి కొట్టే వెంకట్రావు, స్థానిక నాయకులు కుంచే నాని, డిప్యూటీ డిఇఓ శేఖర్ సింగ్, ఎంఈఓలు దుర్గాప్రసాద్, గురు ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ సతీష్, ఎన్సిసి అధికారి ఏ.వి. రామాంజనేయులు, పిడి రమేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచే ప్రభుత్వం కూటమి



**పామర్రు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలంలో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని మేడూరు, హనుమంతపురం గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన సిసి రోడ్లకు ఆయన భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మేడూరు గ్రామానికి 46 లక్షల రూపాయలు, అలాగే హనుమంతపురం గ్రామానికి 19 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో చేపట్టే సీసీ రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోనికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా పేదల పక్షపాతి అయిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4,500 కోట్ల రూపాయలతో మూడు వేల పనులను ఒకే సమయంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంచలనాత్మక, సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బాధ్యత కలిగి ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వం తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజలందరినీ కలుపుకుంటూ ప్రజా సమస్యలను తీర్చే ప్రజా ప్రభుత్వం తమదని పేర్కొంటూ అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే పామర్రు నియోజకవర్గ పరిధిలో 416 సీసీ రోడ్లను 24 కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న మూడు నాలుగు సంవత్సరాలలో నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ 90 శాతం రోడ్లు సిసి రోడ్లుగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ విరల్ పాల్, ఇవో ఆర్ డి డి. వెంకటేశ్వరరావు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో కే. లక్ష్మీరెడ్డి లతోపాటు గ్రామ సర్పంచ్ జి. స్వర్ణలత, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, మైనేని ఇందిర, పంచాయతీరాజ్ డిఇఇ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.



# బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం





(మొదటిపేజీ తరువాయి)

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల రైస్ మిల్ తనిఖీ చేశారు. పరిటాల గ్రామంలో లక్ష్మీ గణపతి రైస్ మిల్లు ను మంత్రి నాదెండ్ల తనిఖీ చేసి అక్రమంగా నిలవకుండా రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు అక్రమంగా నిల్వ ఉన్న 100 టన్నుల బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. కార్డుదారుల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి భారీ నిల్వలు ఉంచారు. రేషన్ బియ్యాన్ని నిర్వాహకులు రీసైక్లింగ్ చేసి సాంబమసూరు బియ్యంలో కలిపి భారీ అమ్మకాలు జరుపుతున్నట్లుగా విచారణలో బయటపడింది. లారీతోపాటు రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

# పైలెట్ ప్రాజెక్టుగా 6 కేటగిరీలకు ఋణ సదుపాయం



(మొదటిపేజీ తరువాయి)

ఎంపిక చేసింది. అందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం విఎంసి ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాల్లో టౌన్ లెవెల్ బ్యాంక్ మేనేజర్లతో, యు సి డి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా విజయవాడలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ లాగానే 6 కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయాలని. ఆ గ్రూపులో ట్రాన్స్పోర్ట్, కన్స్ట్రక్షన్, డొమెస్టిక్, వేస్ట్, కేర్ వర్కర్లతో విడివిడిగా గ్రూపులను ఏర్పాటు చేయాలని యుసిడి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే యుసిడి సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రూపులకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించవలసిందిగా బ్యాంకర్లను కోరారు. గతంలో ఉన్న నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్, ప్రధానమంత్రి స్వానిధి పథకం ద్వారా మంజూరు చేసిన లోన్ నిమిత్తం నగరంలోని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న మొత్తం 4808 మంది వీధి విక్రయ దారులకు అర్హత కలిగిన వారికి మొదటి, రెండవ, మూడవ ట్రెంచ్ ఋణాలను త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా కమిషనర్ సమావేశానికి హాజరైన 19 బ్యాంక్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ ఋణాలు మంజూరు కొరకు ఫీల్డ్ స్టాఫ్ లైన ఆర్పీలు, సి ఓ లు, సోషల్ వర్కర్లు, సి డి వో లు, బ్యాంక్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు ఋణ సదుపాయం కల్పించేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రియాంక, 19 బ్యాంక్ కోఆర్డినేటర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి వెంకటేశ్వర్లు, యు సి డి సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థల సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు

**గుండేరు, రత్నకోడు సహా డ్రైనేజీల అభివృద్ధికి**

**రూ.3కోట్ల 7లక్షల 17 వేలు**

**ఇరిగేషన్ రంగంలో అభివృద్ధి పనులకు**

**రూ.2కోట్ల 83 లక్షల 15 వేలు మంజూరు**

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థల సమగ్ర అభివృద్ధికి స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ (ఎస్.డీ.ఎం.ఎఫ్) నిధుల నుంచి రూ.ఐదు కోట్ల 90 లక్షల 32 వేలు నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం ఘంటసాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా మేడూరు, పమిడిముక్కల, అచ్చెంపాలెం, కొడాలి, దేవరకోట, గుండేరు డ్రైనేజీ బేసిన్ పరిధిలో గుండేరు మేజర్ డ్రైనేజీ సమగ్ర అభివృద్ధికి రూ.కోటి 95 లక్షల 18 వేలు మంజూరు అయినట్లు తెలిపారు. రత్నకోడు మేజర్ డ్రైనేజీ అభివృద్ధికి రూ.73.35 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. అవనిగడ్డ డ్రైనేజీ సెక్షన్ నెంబర్-1 డ్రైనేజీ అభివృద్ధికి రూ.15.65లక్షలు, గోవన్న చెరువు మైనర్ డ్రైనేజీ అభివృద్ధికి రూ.9.55 లక్షలు, చల్లపల్లిలోని చిల్లలవాగు మీడియం డ్రైనేజీ అభివృద్ధికి రూ.24.89 లక్షలు, అవనిగడ్డ డ్రైనేజీ సెక్షన్-1 పరిధిలోని ఔట్ ఫాల్ స్లూయిజుల కేఈటీ బ్యాంక్స్ అభివృద్ధికి రూ.19 లక్షలు మంజూరు అయినట్లు వివరించారు. నాగాయలంకలో దివి సౌత్ సెక్షన్ కాలువల షెటర్లు అభివృద్ధికి రూ.68.10లక్షలు, పులిగడ్డ ఆక్విడెక్ట్ రైట్ ఫ్లాంక్ రెగ్యులేటర్ (ఆర్.ఎఫ్.ఆర్) షటర్ల అభివృద్ధికి రూ.36.55 లక్షలు, ఎల్.ఎఫ్.ఆర్ షటర్ల అభివృద్ధికి రూ.29.40 లక్షలు, హెడ్ వర్క్స్ కోసం రూ.44.10 లక్షలు, అవనిగడ్డ మెయిన్ రెగ్యులేటర్ అభివృద్ధికి రూ.37.20 లక్షలు, కేఈబీ కెనాల్ ప్రధాన పంట కాలువ శ్రీకాకుళం సెక్షన్ పరిధిలోని నిమ్మగడ్డ, వల్లూరుపాలెంల్లో లాక్ ఛాంబర్ల అభివృద్ధికి రూ.33.50 లక్షలు, దివి సబ్ డివిజన్ పరిధిలోని డీఎల్ఎఫ్, డీఆర్ఎఫ్, కేఈటీ బ్యాంక్స్ అభివృద్ధికి రూ.34.30 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో డ్రైనేజీ ఇరిగేషన్ రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రైతాంగం అపార నష్టానికి గురయ్యారని తెలిపారు. కాలువల షెటర్లు, లాకులతో పాటు పులిగడ్డ ఆక్విడెక్ట్, అవుట్ ఫాల్ స్లూయిజులు పూర్తిగా దెబ్బతిని రైతులకు నష్టం కలిగిందన్నారు. ఫలితంగా గత ఐదేళ్లలో కోడూరు నాగాయలంక మండలాల్లో ఐదు వేల ఎకరాలు సాగుకు నోచుకోలేదన్నారు. రైతు పోరుబాట పేరుతో తాము ఎన్నిసార్లు నాటి వైసీపీ సర్కార్ దృష్టికి రైతుల సమస్యలు తీసుకువెళ్లినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజవర్గంలోని పంట కాలువలు, డ్రైనేజీల్లో తూటికాడ గుర్రపు డెక్క పూడిక పూర్తిస్థాయిలో యుద్ధప్రాతిపదికన షార్ట్ టెండర్ పద్దతిలో తొలగించి రైతులకు సాగుకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దీనికి తోడు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఇరిగేషన్, డ్రైనేజీ రంగాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రూ.ఐదు కోట్లకు పైగా నిధులు విడుదల చేయడం పట్ల ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇరిగేషన్ మంత్రి రామానాయుడులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అవనిగడ్డ నియోజకవర్గంలోని కరకట్టల ఎత్తు పెంచేందుకు, అవుట్ ఫాల్ స్లూయిజుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి ఘంటసాల మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినంపూడి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# 19న కొత్త తరహా న్యాయ సేవల శిబిరం






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 19 వ తేదీన మొవ్వలో నిర్వహించనున్న కొత్త తరహా న్యాయ సేవల శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య సూచించారు. మంగళవారం ఉదయం నగరంలోని న్యాయస్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయ సేవల శిబిరం ఏర్పాట్లపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన మొవ్వలోని మండవ జానకి రామయ్య, సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో కొత్త మాడ్యూల్ న్యాయ సేవల శిబిరం నిర్వహిస్తున్నామన్నార. ఈ శిబిరంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేసి అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం ప్రతి ప్రభుత్వ శాఖ వారికి సంబంధించిన ప్రదర్శనశాలలు ఏర్పాటు చేసి కరపత్రాలు తదితర పుస్తక ప్రచురణలతో ప్రజలను చైతన్యపరచి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా జిల్లా అధికారులు అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం, సలహాలు అందించేందుకు 15100 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ను అందుబాటులోకి తెచ్చిందని అవసరమైన వారు సంప్రదించవచ్చున్నారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ గురించి అందరికీ తెలిసే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రముఖంగా కనిపించేలాగా ప్రదర్శించాలన్నారు. అలాగే న్యాయబంధు పేరుతో ఒక యాప్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా న్యాయ సహాయం పొందగోరువారు వారి వివరాలతో అందులో పోస్ట్ చేస్తే 4 రోజుల్లోగా న్యాయవాదులు వారిని సంప్రదించి సమాధానం చెబుతారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ న్యాయ శిబిరానికి పరిసరాల్లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, డ్వాక్రా మహిళలు,ఉపాధి హామీ కూలీలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొనేలా చూడాలని, వచ్చిన వారికి మంచినీరు తదితర సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉయ్యూరు ఆర్డిఓ అధికారులందరినీ సమన్వయ పరుచుకుని కార్యక్రమం సజావుగా జరిగేలా పూర్తిగా పర్యవేక్షించాలన్నారు. శిబిరం ఏర్పాటు చేసే ప్రాంతం, పరిసర ప్రాంతంలో చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శిబిరం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డిఓ షారోన్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, ఎల్ డి ఎం టీ ఎస్ జయవర్ధన్, వృద్ధులు దివ్యాంగుల శాఖ ఏడి కామరాజు, బిసి సంక్షేమ అధికారి రమేష్, బీసీ కార్పొరేషన్ ఈడీ శంకర్రావు, అదనపు డీఎంహెచ్ఓ వెంకట్రావు, కలెక్టరేట్ డిటి నాంచారమ్మ, మొవ్వ డి టి రఘురాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం పార్టీ ఆదేశానుసారం మంగళగిరిలోని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ సమస్యలను అర్జీల రూపంలో అందించేందుకు కార్యాలయానికి రాగా ఆయన వారితో వారి సమస్యలపై చర్చించి ప పార్టీ రాష్ట్ర నాయకత్వానికి అందించి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడంతో అర్జీదారులు సంతోషంగా వెనుతిరిగారు.

### ఘనంగా ముగిసిన బంటుమిల్లి

## దుర్గమ్మ దసరా ఉత్సవాలు




**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ముందెన్నడూ లేని విధంగా బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ దసరా మహోత్సవాలు విజయవంతం కావడం పట్ల ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు, అమ్మవారి సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. భక్తుల నుండి అమ్మవారి పట్ల మంచి స్పందన కనిపించిందన్నారు. ఉత్సవాలకు పలువురు తమ సహకారం అందించారని, హైదరాబాదు నగరంలోని పలువురు ప్రముఖులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ సౌజన్య దంపతులు, వేములకొండ వెంకట నాగార్జున, సుగుమ దంపతులు, మదన నవీన్ రెడ్డి లక్ష్మీ ప్రవలిక దంపతులు, గండేపల్లి రాజేందర్, గాయత్రీ దంపతులు, ఎం.నరసింహులు, సరిత దంపతులు, అడవి సావిత్రమ్మ ఆమె కుమారుడు పవన్ కుమార్, నీల రాజేశ్వర రావు, ప్రమీల దంపతులు బంటుమిల్లి అలంకారములకు విరాళం అందచేశారు. అదేవిధంగా తిరుపతి వాస్తవ్యులు శ్రీధరమల్లె వెంకట నారాయణ రావు, ఆదిలక్ష్మి దంపతులు,డా. శ్రీధరమల్లె శ్రీనాథ్ సీతామహాలక్ష్మి దంపతులు, డా. శ్రీధరమల్లె ధనంజయ, ఫణి శ్రీ దంపతులు, ఒంగోలు వాస్తవ్యులు ఉప్పలపాటి హనుమంతరావు, విజయ లక్ష్మి దంపతులు అమ్మవారి దశరా ఉత్సవాలకు తమ సహకారం అందించారని వివరించారు.



## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్‌కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞ పాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుపొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అని ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, గొట్టే నాగరాజు, సామినేని మనోహర్, పొట్టపొంగు బాబురావు, పూసల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, నాయకులు పి.ఎం.ఎస్.ఆర్ బాబ్జి, షేక్ అక్బర్, కాశినీడి బుజ్జిబాబు, గింజుపల్లి కృష్ణ, నంద్రు ప్రసాద్, పల్లె కంటి దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, బోదాటి రామిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11 కేవీ వీరప్పనేని గూడెం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం ఈ రోజు ఉదయం 08:00 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు వీరపనేనిగూడెం, తెం పల్లి, బల్లిపర్రు, మెట్లపల్లి, కంద్రిక, కొత్తగూడెం, చిక్కవరం, చింతగుంట, బిబి గూడెం, గొల్లనపల్లి, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, వ్యవసాయ విని యోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## కరాటే పోటీలలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఈనెల 6న చెన్నై అన్న నగర్ ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ అయ్యర్ సెకండ్ స్కూల్ ఇండోర్ స్టేడియంలో మావాతిక షిటోరియో కరాటే ఇంటర్నేషనల్ వారిచే నిర్వహించబడిన ఆల్ ఇండియా మావాతిక షిటోరియో ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ -2024 వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో అందులో కొమ్మారెడ్డి విద్యార్థులు ఐదుగురు వివిధ పథకాలు సాధించారు. టి. లాస్య 14 సంవత్సరాల కాటా విభాగంలో ప్రథమ స్థానం, పి. యోక్షిత పది సంవత్సరాల కాటా విభాగంలో ప్రథమ స్థానం, ఎ. విష్ణు 11 సంవత్సరాల విభాగంలో తృతీయ స్థానం, కె. హర్షిని తృతీయ స్థానం, కె. నోహిత్ వైష్ణవ్ ఎనిమిది సంవత్సరాల కాటా విభాగంలో తృతీయ స్థానం సాధించారు. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి. శోభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కరాటే కోచ్ ఎస్.వెంకటేశ్వరావు ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.



## కృష్ణ కుమారిని సత్కరించిన జనసేన జిల్లా నాయకులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ వైద్యశాల కమిటీ సభ్యులుగా నియమితులైన జనసేన పార్టీ వీర మహిళ బచ్చు కృష్ణకుమారిని కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో వీర మహిళలకు జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యతను ఇస్తారని, అదే రీతిలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ వీర మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, కృష్ణకుమారి సేవలను గుర్తించి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా నియమించారని జిల్లా కార్యదర్శిలు కొండవీటి సునీత, గాజుల శంకర్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బొప్పన పృథ్వి, వీర మహిళ, రామకోటి పురం ఆరో వార్డ్ మెంబర్ మత్తి శివ పార్వతి పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే



**పామర్రు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎండూరి పిచ్చేశ్వరరావు జన్మదిన వేడుకలలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిచ్చేశ్వరరావుకు కేకు తినిపించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వదేశాగమన శుభాభినందనలు తెలిపిన జనసేన నాయకులు సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పారామౌంట్ ఇండస్ట్రీస్ చైర్మన్ వెనిగళ్ళ సురేష్ గత నెల యూరప్ ఖండంలోని ఇటలీ, ఇంగ్లాండ్, పలు దేశాల్లో జరిగిన ఉత్పాదక రంగంలో నూతన ఆవిష్కరణలకు సంభందించిన ప్రదర్శనలలో పాల్గొని సోమవారం స్వదేశానికి తిరిగి వచ్చారని తెలుసుకుని వారిని స్వయంగా కలిసిన జనసేన నాయకులు సామినేని ఉదయభాను ఆయనకు స్వదేశాగామన శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో మరిన్ని నూతన పరిశ్రమలు విదేశాలలోని సాంకేతిక నైపుణ్యంతో ఏర్పాటు చేయాలని ఈ సందర్బంగా ఆయన కోరారు.

## శ్రీకాకుళంలో డిస్లెక్సియా వారోత్సవాలు




**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎన్ శివశంకరరావు ఆధ్వర్యంలో డిస్లెక్సియా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వాక్ థాన్ సంధర్భంగా ది 15 న మంగళవారం డిస్లెక్సియా- నిర్దిష్ట అభ్యసన వైకల్యం గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అవగాహన లక్ష్యంగా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళంలో గ్రామంలో అవగహన కార్యక్రమాన్ని, వాక్ థాన్ (ర్యాలీ) నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎన్.శివశంకర్, శ్రీకాకుళం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అనుపల్లవి భువనేశ్వరి, ఐఇఆర్పి జి.శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ సీనియారిటీ లిస్టు సరిచేయాలి



**విజయవాడ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** గాంధీ నగర్ లోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో సమత సైనిక్ రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ సుదర్శనం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ జోన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ పరిపాలనా అధికారులు సీనియారిటీపై అక్టోబర్ 10, 2024న జారీ చేసిన ఉత్తర్వులను ఎస్సీ,ఎస్టీ అధికారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఈ ఉత్తర్వులు సుప్రీం కోర్టు తీర్పులను వ్యతిరేకంగా ప్రస్తావిస్తూ, సీనియర్ సాధారణ, అధికారుల సీనియారిటీని తిరిగి తెస్తున్నట్లు పేర్కొనడం చట్టానికి వ్యతిరేకంగానే ఉందిఅని, చట్ట వ్యతిరేకత క్యాచ్ అప్ రూల్ అనుసరించడం సుప్రీం కోర్టు తీర్పు, జీవో ఎంఎస్ నెంబర్ 26, 20.2.2009 ప్రకారం వ్యతిరేకంగా ఉంది, క్యాట్ అప్ రూల్ ఎస్సీ, ఎస్టీ అధికారుల పదోన్న తిలో సీనియారిటీని అడ్డుకుంటున్నదిఅన్ని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు అనేక దశాబ్దాల ఆందోళన తర్వాత సాదించుకున్న రాజ్యాంగ సవరణలు (77వ, 85వ), కీలకమైన నాగరాజ్, జర్నైల్ సింగ్ తీర్పులు ఎస్సీ/ఎస్టీ అధికారులకు సీనియారిటీకి హక్కు కల్పించాయి. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, ఎస్సీ,ఎస్టీల పట్ల వివక్షత చూపుతున్న రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సింన్హా, జె.టి.సి రమశ్రీని వెంటనే విధులనుండి తప్పించాలి అని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఉతర్యులు లేకుండానే ప్రమోషన్లలో క్యాచ్అప్ రూల్స్ అమలును నిలిపే యాలి, ప్రమోషనలో కాన్ సీక్వెనియల్ సీనియారిటీని అమలు చేయమని ప్రభుత్వం చెప్పిన వినకుండా ఎస్సి,ఎస్టీల రాజ్యాంగ హక్కులను హరించి వేస్తూ, అన్యాం చేస్తున్న కమీషనర్ మనీష్ కుమార్ సిన్హాజె డి సి రామశ్రీ వీరు కామన్ సీనియార్టిలిస్టును అమ చేస్తూ, ప్రమోషన్లలో రిజర్వేషన్లను ఎత్తివేసే కుటను ఆపాలి అని, ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ) అక్టోబర్ 10, 2024, అక్టోబర్ 12, 2014న్ జారీ చేసిన సీనియారిటీ జాబితాలను నిలిపివేయాలని ఎస్సీ, ఎస్టీ అధికారుల సీనియారిటీని కాపాడాలని డిమాండ్ చేస్తునామ్ అన్నారు. ఈ అధికారులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, అధికారులు పరిశీలించి వెంటనే తగు న్యాయము చేయనిచో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘా లన్నీ ఏకతాటిపై వచ్చి సచివాలయం ముట్టడికి కార్యాచరణ చేయనున్నట్లు వివరించారు. ఈ డాక్టర్ మధు ఇంకాయ్య, ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, దాసరి చెన్నకేశవులు, ఆర్.పి.ఐ.స్టేట్ ప్రెసిడెంట్, ఆంధ్ర మాల్యా ద్రి కే వి పి యస్ స్టేట్ సెక్రటి వై. శ్యామ్ కుమార్ బిఐస్ స్టేట్ సెక్రెటరీ, నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మ, రాష్ట్ర అద్యక్షులు ఎరుకుల పోరాట సమితి, తదితర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ, ఉద్యమ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని కోరుతూ కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు యాసం శ్రీనివాసరావు, అన్నపురెడ్డి నాగేశ్వరరావు, ముత్యాల రామకృష్ణ లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ఆర్ ప్రభుత్వ దుర్మార్గపు 1214 మెమోను రద్దు చేయాలని, స్క్రూటీని కమిటీ ఆమోదము జరిగి, నిలుపుదల చేసిన క్లైయిమ్లు, పెండింగ్ కార్డులు ఇవ్వాలని, ఉచిత ఇసుక విధానం అమలు చెయ్యాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు సుధీర్ఘ పోరాటాలు చేసి సంక్షేమబోర్డును సాధించుకున్నామని. సదరు సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు పెళ్ళికి, డెలివరికి, హస్పటలైజేషన్కి, అంగవైకల్యానికి, సహజ మరణానికి, ప్రమాద మరణానికి, అన్ రిజిస్టర్డ్ మరణానికి, అంత్యక్రియలకు సంక్షేమబోర్డు నుండి ఇచ్చే ఆర్థిక సహాయము కొరకు. సదరు కార్మికులు పనిచేసే నిర్మాణదారుల నుండి 1% సెస్ ద్వారా వసూలు చేసిన నిధి నుండి 2009 నుండి 2019 వరకు వివిధ బెనిపిట్స్ ఇచ్చి ఉన్నారు. రాష్ట్రంలో వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 1214 మెమో తెచ్చి నిర్మాణ కార్మికులకు ఇచ్చే బెనిఫిట్స్ ఆపమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నూతన ఇసుక పాలసీ పేరుతో రాష్ట్రంలో ఉన్న 30 లక్షల భవన నిర్మాణ కుటుంబాలకు వైయస్ఆర్ ప్రభుత్వం తీరని ద్రోహం చేసింది. సంక్షేమబోర్డు కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా బిల్డింగ్ కార్మికులు చేసిన ఆందోళనల్ని, ఉద్యమాలను, నిర్భందాలు, అరెస్టుల ద్వారా అణచివేతకు పాల్పడటం వలన తగు గుణపాఠం చెప్పి గద్దెదింపటానికి నిర్మాణ కార్మికులు కృషి చేయడం జరిగింది. బిల్డింగ్ కార్మికుల జీవితాలకు గ్యారంటీ అయిన సంక్షేమబోర్డుని కాపాడుకొనేందుకు చేసిన ఆందోళన కార్యక్రమాలకి టిడిపి, జనసేన మద్దతు ఇచ్చినవి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కొనసాగిస్తామని, ఉచిత ఇసుక విధానం ప్రవేశ పెట్టి బిల్డింగ్ కార్మికులకు మంచి భవిష్యత్ ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టులో వాగ్దానం చేసిన విధంగా తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డుని పునరుద్దరించాలని కోరారు.

# నియోజకవర్గ ఇన్చార్జిగా 3 సం.ల పూర్తయిన సందర్భంలో వేడుకలు





**పామర్రు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రస్తుత శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న కుమార్ రాజా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. పార్టీ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్య లను తన సమస్యలుగా భావించి చిత్తశుద్ధితో పని చేసినందువలనే నియోజకవర్గంలో ప్రజలు ఆయనను శాసన సభ్యులుగా ఎన్నుకున్నారని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత కూడా కుమార్ రాజా గతంలో వలెనే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి శాసనసభ్యుని తమ నియోజకవర్గంలో గతంలో చూడలేదని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యేశ్వర రావు, జక్క శ్రీనివాసరావు, మైనేని ఇందిర, చాట్ల రమేష్ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మట్టి రోడ్డు సిమెంట్ రోడ్డుగా నిర్మిస్తాం



## ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

## గ్రామాలలో ప్రతి మట్టి రోడ్డు సిమెంట్ రోడ్డు చేస్తాం

## ఘంటసాల మండలంలో 332 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రతి మట్టి రోడ్డును సిమెంట్ రోడ్డుగా నిర్మిస్తామని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఘంటసాలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అభివృద్ధి పనుల బోర్డు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల సందర్భంగా నియోజకవర్గంలో రూ.30.68 కోట్లతో 48.730 కిలోమీటర్లు పొడవున 496 సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఘంటసాల మండలంలో రూ.332.25 లక్షలతో మంజూరు అయిన 4,695 మీటర్లు పొడవైన 49 సీసీ రోడ్లు, అదనంగా మంజూరు అయిన రూ.38 లక్షలతో 640 మీటర్లు పొడవైన ఐదు సీసీ రోడ్లు మొత్తం రూ.370.25 లక్షలతో 5,335 మీటర్లు పొడవున 54 సీసీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, జడ్పీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, గ్రామ సర్పంచ్ బీ.వెంకటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, తహసీల్దార్ బీ.విజయప్రసాద్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, ఈఓఆర్డీ కే.వెంకటేశ్వరరావు, ఉపాధి పథకం ఇంచార్జి ఏపీఓ రాజ్ కుమార్, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, డీఈఈ పగడాల సురేష్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, మండల పార్టీ సెక్రటరీ పరిశే చలపతిరావు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమంతో శ్రీకారం





**పెడన, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమంతో శ్రీకారం చుట్టడం జరిగిందని నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పెడన మండలం నందమూరు, జింజెరు, అచ్చివారిపాలెం గ్రామాలలో "పల్లె పండుగ" కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్ల నిధులతో ఒకే సారి 30 వేల పనులు శ్రీకారం చుట్టటం ఇదే ప్రథమమని తెలిపారు. ఈ రోజు సీఎం నారా చంద్రబాబు నాయుడు యొక్క స్ఫూర్తితో, అదే విధంగా డిప్యూటి సీఎం అయినా కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా పెడన నియోజకవర్గంలో పెడన మండలం నందమూరు గ్రామంలో 22 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసుకొని పనులకు శంకుస్థాపన, జింజెరు గ్రామంలో 5.60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మంజూరు, అదేవిధంగా అచ్చివారిపాలెం గ్రామంలో 27.00 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ





**నందిగామ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా జరిగింది. వీరులపాడు మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 20కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో మండలానికి ఐదుకోట్ల మేర నిధులు మంజూరైనట్లు వివరించారు. జుజ్జురూ గ్రామంలో సుమారు 70లక్షలు, అల్లూరులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తాతయ్య భూమిపూజ

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగ్గయ్యపేట మండలం కే.అగ్రహారం గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక నేతలు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,గుండ్ల కృష్ణారావు, సర్పంచ్ ఆవుల శ్రీనివాసరావు,పెరిక పుల్లయ్య, అనుమాల అయ్యప్ప, ఆవుల సాయి, అనుమాల వశిష్ణ, మేకపోతుల సత్యం, రాయల రవి, అనుమాల గురువులు, మద్ది శ్రీను, దొంగల సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చిల్లకల్లులో..





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్ర మంలో భాగంగా మండలంలో చిల్లకల్లు గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు కమ్ డ్రయిన్స్, జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు కమ్ డ్రయిన్స్ నిర్మాణానికి స్థానిక నేతలు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, చిల్లకల్లు, తిరుమలగిరి గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు పై అవగాహన



**మొవ్వ (అక్టోబర్ 15) మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ మస్తాన్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర- ప్రజల యొక్క ఓటు విలువ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓటు ఎంతో విలువైనదని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగ పరుచుకుని దేశానికి దిక్సూచికలుగా యువతరం ఉండాలని తహసిల్దార్ ఆకాంక్షించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మాధవి పలువురు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు తొలుత ఓటు హక్కు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.



## ప్రొఫెసర్ సాయిబాబాది సర్కారు హత్యే

### పదేళ్లు అన్యాయంగా జైల్లో బంధించిన దోషులను శిక్షించాలి

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పౌర హక్కుల ఉద్యమ నేత, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాది సర్కారు హత్య అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రొఫెసర్ సాయిబాబాకు చల్లపల్లి లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 90 శాతం అంగవైకల్యంతో ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను పదేళ్ల పాటు అక్రమంగా నిర్బంధించి అతి క్రూరంగా హింసించడం కక్ష పూరిత ధోరణి కాదా అని ప్రశ్నించారు. సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరని లోట అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నక్కా శ్రీనివాసరావు, నాగమల్లి, ప్రజా సంఘాల నాయకులు మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కర రావు, సాంబశివరావు, పరుచూరి జనార్దనరావు, అంబేద్కర్ అభిమాని దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కేలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన, మేజర్ న్యూస్ :** నియోజకవర్గానికి సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టబోయే జాబ్ మేళాల వివరాల క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ మేరకు మంగళవారం బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న జాబ్ మేళా ను పురస్కరించుకుని ఎమ్మెల్యే ను కళాశాల సిబ్బంది కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత ఒక ప్రకటనలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ప్రభుత్వం ద్వారా చేపట్టే ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. దీనితో పాటుగా చదువుకుని ఖాళీగా ఉన్న యువత నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లో చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అదనపు నైపుణ్యం సంపాదించుకోవాలని యువతను కోరారు. దీనికి సంబంధించి నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య,, ఉద్యోగావకాశాలు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు పై తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, కళాశాల లెక్చరర్ పీవీ గిరి, గంగాధర్‌తో పాటు నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఇసుజు మోటార్స్ ఇండియా నుంచి డి-మ్యాక్స్ అంబులెన్స్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** పూర్తిగా ఏఐఎస్-125 టైప్ సి అంబులెన్స్ నిర్దేశనలతో నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ప్రారంభాన్ని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన అంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత, సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారుచేయబడింది. ఇసుజు యొక్క నిరూపిత సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ అందించేవారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ రూపొందించబడింది. ఇది దేశంలో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' అంబులెన్సులలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించే 14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో వస్తోందని ఇసుజు మోటార్స్ ఇండియా డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తోరు కిషిమోటో పేర్కొన్నారు.

# వాడివేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**నందిగామ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై వాడి వేడిగా చర్చ జరిగింది. ఎంపీపీ ఆకుల హనుమంతరావు అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో పి శ్రీనివాసరావు గ్రామాల్లో నెలకొన్న ఉన్న సమస్యలపై పాలకులు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలుపుతూ, గ్రామాల్లో మరమ్మతులు గురైన బోర్లకు 7 లక్షల రూపాయల నిధులతో18 రకాల నాణ్యమైన సామాగ్రి అందుబాటులో ఉందని, ప్రతి గ్రామానికి గ్రామ కార్యదర్శి ప్రభుత్వం నియమించిందని సచివాలయం సిబ్బంది, గ్రామ పాలకులకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించక పోతే చర్యలు తప్పవని తెలిపారు.

సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మినేని శోభారాణిమాగల్లు లో 22 మందిసన్న కారు రైతులకు ఈ క్రాపు నమోదైన రైతులకు పరిహార అందలేదని, అదేవిధంగా కంచల ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య మాట్లాడుతూ గ్రామంలో వందల ఎకరాల మాగాని నీట మునిగిన రైతులకు పరిహారం అందలేదని, పలు డొంక రోడ్లు వరదలకు పూర్తిగా గండి పడ్డాయని రైతులు పొలాలకు వెళ్లేందు కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో డొంక రోడ్లు అభివృద్ధికి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి రైతాంగాన్ని ఆదుకోవాలని, దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి రైతులకు పరిహారం, డొంక రోడ్లు అభివృద్ధి నిధులు మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాలు అంధకారంలో ప్రజలు, విద్యుత్ లేకపోవడంతో రైతాంగం ఇబ్బంది పడుతున్నారని, త్రాగునీటి సమస్య,అధికంగా ఉన్నదని ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ రూరల్ అధికారుల ను నిలదీశారు. వర్షాల కారణంగా గ్రామాల్లో సమస్యలు నెలకొన్నాయని త్వరత గతిన గ్రామాల్లో సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామని అధికారులు తెలిపారు. దామలూరు కూడలి వెళ్లే రెండు కిలోమీటర్ల రహదారి పూర్తిగా గండ్లు పడి నడిచేందుకు విలు లేకుండా పోయిందని, ఈ గ్రామాల మీదుగా వీరులపాడు మండలం, తెలంగాణ రాష్ట్రం మధిర కు పలు గ్రామాల వారు రాకపోకలు సాగిస్తుంటారని, ఈ రహదారికి యుద్ధ ప్రాతిపదికన శాశ్విత బిటి రోడ్డు అభివృద్ధికి నందిగామ జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీ రామ్ రాజగోపాల్ ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి వెళ్లిన కాగితానికి పరిమితమైందని పలువురు అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లారు. కంచల మునిటి సమీపంలో ఇసుక పాయింటు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. శాఖల వారీగా అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను పాలకుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రొయ్యల పెంపకం.. వాతావరణ మార్పులపై వాటర్ బేస్ ఆధ్వర్యంలో పరిశోధన

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రొయ్యలు పెంపకం పై వాతావరణం మార్పులు ప్రభావం ఏ విధంగా ఉంది, పరిష్కారాల కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులు చేపడుతున్న వ్యూహాలు తదితర అంశాలపై వాటర్ బేస్ సంస్థ ఆధ్వర్యంలో పరిశోధన బృందం అధ్యయనం చేసింది. ఈ మేరకు పరిశోధన వివరాలను మంగళవారం వాటర్ బేస్ పరిశోధక విద్యార్థి డాక్టర్ పి. మహేశ్వరి తెలిపారు. గత కొన్నేళ్లుగా వాతావరణ మార్పులు రొయ్యల పెంపకంపై దుష్ప్రభావాలు చూపిస్తున్నాయన్నారు. రొయ్యల పెంపకం ముఖ్యంగా ఉష్ణ మండల ఉప ఉష్ణ మండల ప్రాంతాలలో జీవనోపాధికి ప్రధాన వనరు గా చెప్పారు. వాతావరణ మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరగడం, సముద్రపు ఆమ్లీకరణ, లవణీయత మార్పులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల ఈ రంగం కొత్త సవాళ్లు ఎదుర్కొంటోందన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాలు గ్లోబల్ వార్మింగ్ వల్ల ఉష్ణోగ్రతలు, వర్షపాతాలు పెరుగుతూ తగ్గుతూ ఉండడం వల్ల రొయ్యల జీవక్రియ ప్రభావితమవుతోందన్నారు. రొయ్యలు శీతల రక్త జంతువులు కాబట్టి నీటి ఉష్ణోగ్రత, వాటి ఆకలి, శరీర పనితీరును ప్రభావితం చేస్తుందని, నీటి ఉష్ణోగ్రత ప్రతి డిగ్రీ తగ్గితే రొయ్యల ఆకలి 8-10% తగ్గుతుందన్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఆకలి పెరగడం, ఆహారం అధికంగా తీసుకోవడం జరుగుతుందని, దానివల్ల చెరువుల పరిస్థితులు దిగజారే ప్రమాదం ఉందన్నారు. మరింతగా, సముద్రపు ఆమ్లీకరణ వల్ల కార్బోనేట్ అయాన్లు తగ్గిపోతాయి, తద్వారా రొయ్యల ఎక్సోస్కెలిటన్ దెబ్బతింటుంది, వృద్ధి, పునరుత్పత్తి రేట్లు పడిపోతాయి. ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం తేడాలు అధికంగా ఉండడం వల్ల లవణీయత కూడా మారుతోంది, ఇది రొయ్యల పెంపకంపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. తీవ్రమైన వాతావరణ సంఘటనలు కూడా పెరిగిపోతున్నాయని, అవి రొయ్యల చెరువులకు హాని కలిగిస్తూ, నీటి నాణ్యతను క్షీణతరం చేస్తున్నాయని చెప్పారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు వాతావరణ మార్పులను తట్టుకునే రొయ్యల సంతానోత్పత్తి, మెరుగైన చెరువు నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థలు, బయో ఫ్లోక్ టెక్నాలజీ, ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్, వాతావరణం-స్మార్ట్ ఆక్వాకల్చర్ పద్ధతులు అవలంబించడం అనేది పరిష్కార మార్గాలుగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతులు ఈ సవాళ్లను ఎదుర్కొనడానికి కొత్త సాంకేతిక, వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్నారని వివరించారు.

### కాంట్రాక్టు/ఔట్సోర్సింగ్ పద్ధతిపై పనిచేయుటకు

## దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నడపబడుచున్న వన్ స్టాప్ సెంటర్, విజయవాడలో కాంట్రాక్టు/ఔట్సోర్సింగ్ పద్ధతిపై పనిచేయుటకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయస్సు గలిగిన మహిళా అభ్యర్థులు నుండి ఈ క్రింది పోస్టులకు దరఖాస్తులు కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల గరిష్ట వయస్సు సడలింపు కలదు. 1)సెంటర్ అడ్మినిస్ట్రేటర్ -1 పోస్ట్, 2) సైకో-సోషల్ కౌన్సెలర్ -1 పోస్ట్, 3) సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్ - 2 పోస్టులు పైన ప్రకటించిన పోస్టులకు దరఖాస్తులు స్వీకరించుటకు గడువు 16.10.2024 నుండి 25.10.2024 వరకు, ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని పూర్తిచేసిన అన్ని ధ్రువపత్రాల నకళ్ళు గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి దరఖాస్తులు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి వారి కార్యాలయము, డోర్ నెంబర్ 6-93, కార్మెల్ చర్చి ఎదురురోడ్, కానూరు, విజయవాడ వారి కార్యాలయమునకు అభ్యర్థులు స్వయంగా సమర్పించవలెనని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి జి.ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## సమ్భవ్ హ్యాకథాన్2024ను ప్రారంభించిన అమెజాన్

amazon.in

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ-కామర్స్‌లో భారతీయ చిన్న, మధ్యస్థ వ్యాపారాల కోసం నెక్స్ట్ జెన్ టెక్, ఏఐ శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి సమ్భవ్ హ్యాకథాన్ 2024ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ హ్యాకథాన్ భారతదేశంలో జరిగే సంస్థ యొక్క ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు యొక్క ఐదవ ఎడిషన్ అయిన అమెజాన్ సమ్భవ్ 2024కి లీడ్ అప్‌లో భాగంగా ఉంది. భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేందుకు భారతదేశం అంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తుంది. దీని కోసం స్టార్టప్ ఇండియా, డీపీఐఐటీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ తో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# పీఎం సూర్యఘర్ అమలులో వేగాన్ని పెంచాలి

**నిర్ణీత లక్ష్యాన్ని సాధించాలి**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచి నిర్ణీత లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ 'పీఎం సూర్యఘర్ – బిజిలి ముఫ్తి యోజన' పురోగతిపై జిల్లా లోని విద్యుత్ ఉద్యోగులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని, దాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత అందరి పైన ఉన్నదని స్పష్టం చేశారు. ప్రజలందరికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచన తో 78,000 రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, ఈ చక్కని అవకాశం సద్వినియోగం చేసుకునేలా వినియోగదారులను ప్రోత్సాహించాలని విద్యుత్ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు.ఇందులో ఎనర్జీ అసిస్టెంట్లు కీలకపాత్ర పోషించాలని ఆదేశించారు. జిల్లాలో 1200 మంది వినియోగదారులు పీఎం సూర్యఘర్ యోజన కింద నమోదు చేసుకోగా కేవలం 142 మంది వినియోగదారులకు మాత్రమే గ్రిడ్ తో అనుసంధానం చేయటం జరిగిందని, అందులో 102 మంది వినియోగదారులకు సబ్సిడీ అందజేయడం జరిగిందని విద్యుత్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.గత రెండు నెలలుగా పథకం అమలులో పురోగతి ఆశాజనకంగా లేదని వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సహాయకులు తగినంత శ్రద్ధ చూపాలని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి పోయి వారితో మాట్లాడి నిర్ణీత లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఇకపై రెండు మూడు రోజులకు ఒకసారి ఈ పథకం గురించి సమీక్ష చేస్తానని, ఎవరిని ఉపేక్షించేది లేదని, పురోగతి సాధించని వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల నోడల్ అధికారి భాస్కర్ రావు, కృష్ణాజిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సత్యానందం, మచిలీపట్నం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు డీఈలు, విద్యుత్ సహాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారుడే ఇంటి దొంగ



**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా సిపి ఎస్ వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ జిల్లా డీసీపీ కె .ఎం.మహేశ్వర రాజు ఐపీఎస్ పర్యవేక్షణలో, నందిగామ ఏసీపీ బి.రవికిరణ్ పర్యవేక్షణలో, చిల్లకల్లు పిఎస్ క్రైం .నెంబర్ .363/2024 యు /ఎస్ 303(2) బి ఎన్ ఎస్ కేసులో చోరీ కాబడిన ఏపీ 16 టీజీ 2136 నెంబర్ గల 630 బ్యాగ్స్ తో ఉన్న లారీ దొంగతనము కేసు ను 4 గంటల్లో చాకచక్యంగా పట్టుకున్న జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. జానకిరామ్, సిబ్బంది. ఈ కేసు లోని ఫిర్యాదు దారుడు లారీలు నడుపుకొని జీవిస్తున్నట్లు, తనకు సొంతంగా 8 లారీలు ఉన్నట్లు, ఫిర్యాది తనకు ఉన్న ఏపీ 16 టీజీ 2136 నెంబర్ గల లారీ ను ది.9 .10 .2024వ తేదీన జగ్గయ్యపేటకు చెందిన ఆరిఫ్ అనే డ్రైవర్ కు డ్యూటీ ఎక్కించి కర్ణాటక శివశక్తి షుగర్ ఫ్యాక్టరీలో 630 షుగర్ బ్యాగులను లోడ్ చేయించుకుని అన్లోడింగ్ ఒడిస్సా రాష్ట్రం కుర్దాకు వెళ్తుండగా మార్గమధ్యలో జగ్గయ్య పేట ఆటో నగర్లో ది.11.10.2024వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు లారీ రిపేర్ వలన ఆగిపోగా లారీ ను ఆటోనగర్ షెడ్ వద్ద పెట్టి రిపేర్ చేయించుకుని ది.12.10.2024వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యంలో చిల్లకల్లు గ్రామం బయట కింగ్ దాబా ఎదురుగా ఉన్న లారీ పార్కింగ్లో పెట్టి తాళాలు వేసి వెళ్లి మరల ది 13.10 2024 వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ఫిర్యాదు వెళ్లి చూడగా లారీ కనబడనట్లు ఫిర్యాదు ఇవ్వగా, సదరు కేసు లోని ఫిర్యాది తన లారీల మీద ఉన్న ఫైనాన్స్ సరైన సమయానికి కట్టలేక తనకున్న ఆర్థిక ఇబ్బందులు వలనే లారీలో ఉన్న షుగర్ లోడ్ ను అమ్ముకుందామనే ఉద్దేశంతో లారీను దాచి తానే ఫిర్యాదే రిపోర్ట్ ఇవ్వగా జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.జానకిరామ్, సిబ్బంది లోతుగా వినూత్న రీతిలో ఇంటి దొంగను ఈశ్వరుడే పట్టుకోలేడు అనే విధంగా విచారణ జరిపి చాకచక్యంగా ఏపీ 16 టీజీ 2136 నెంబర్ గల లారీ ను, 630 షుగర్ బ్యాగ్స్ ను, ఫిర్యాదు దారుడైన ఇంటి దొంగను పోలీసులు పట్టుకున్నారు. 24 గంటల వ్యవధిలో కేసు ను పరిష్కరించినందుకు గాను జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. జానకిరామ్, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.



## జనసేనలోకి వలసల వెల్లువ

**జగ్గయ్యపేట,అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేనలోకి వలసలు వెల్లువలు కొనసాగుతున్నాయని మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. నియోజకవర్గంలో వత్సవాయి మండల అధ్యక్షులు గాదెల రామారావు, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన కోమటి వెంకటేశ్వర్రావు, గింజుపల్లి అచ్చయ్య, పోనకాల గోపి, జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన మీసాల రాజు , రామిశెట్టి రామారావు , గౌరైపాటి సుదర్శన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలోకి నాయకులు సామినేని ఉదయభాను సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారిని కోరారు.

## డిస్లెక్సియా పై హెచ్ఎం జలజ అవగాహన



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 15,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డిస్లెక్సియాపై హెచ్ ఎం జలజ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు వేగినేటి వెంకట రమణ విద్యార్థులకు డిస్లెక్సియా పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయిని హ్యాండ్ వాష్ విధానాన్ని చూపుగా, ప్రాముఖ్యతను ముక్కా సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పచ్చల సునీల్ కుమార్, దానయ్య, నిరంజన్, ప్రభుదాస్, జిలాని, రామ్మూర్తి, కాంత తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ.23.54 కోట్ల మేర ఆస్తులు అటాచ్ చేసినట్టు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేడు ప్రకటించింది. ఢిల్లీ, పుణే, ముంబయి నగరాల్లోని సీమెన్స్ సంస్థ ఆస్తులు అటాచ్ చేసినట్టు ఈడీ వెల్లడించింది. అటాచ్ చేసిన ఆస్తుల్లో స్థిర, చరాస్తులు ఉన్నాయి. ఏపీ సీఐడీ కేసు ఆధారంగా స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో ఈడీ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో నకిలీ ఇన్ వాయిస్ లతో వస్తువులు కొనుగోలు చేసినట్టు, నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్టు తెలుస్తోంది. డీటీసీఎల్ ఎండీ ఖాన్విల్కర్, సీమెన్స్ మాజీ ఎండీ సుమన్ బోస్, ముకుల్ చంద్ ల ఆస్తులను కూడా అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ కేసులోనే ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో జైలుకు వెళ్లారు. ఆయనను సీఐడీ అరెస్ట్ చేయడంతో 53 రోజులు జైల్లో ఉన్నారు.

# ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తిచేసిన ప్రతిఒక్కరికీ ఉద్యోగం రావాలి!



**విజయవాడ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్య పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం లభించే విధంగా పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తమ హయాంలో ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనా విధానానికి అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ విభాగం పనిచేయాలని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం చేపట్టే కార్యక్రమాల్లో అంతిమంగా అవుట్ కమ్స్ రావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా అనంతపురంలో ఆటోమోటివ్, కడప, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, డిఫెన్స్ రంగాలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. ఆయా ప్రాంతాల్లోని ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధిత రంగాల్లో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. విదేశాల్లో బ్లూకాలర్ జాబ్స్ కు విపరీతమైన డిమాండ్ ఉందని, డిమాండ్ ఉన్న బ్లూకాలర్ జాబ్స్ ను గుర్తించి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక్క జపాన్ లో 50వేలమంది బ్లూకాలర్, నర్సింగ్ ఉద్యోగులు కావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మోడల్ కెరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12 ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలుపగా, మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న స్కిల్ సెన్సస్ పురోగతిపై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇప్పటివరకు 63, 966 గృహాల్లోని 1,12,680 మందికి (42%) నైపుణ్యగణన పూర్తయిందని చెప్పారు. నియోజకవర్గంలో నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలని, ఇక్కడ గుర్తించిన లోపాలను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కు శ్రీకారం చుడతామని అన్నారు. స్కిల్ సెన్సస్ డేటాను ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో ప్రివాలిడేషన్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్ఆర్ లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. కర్నాటకలోని ఉడిపిలో ఉన్న జెమ్స్ అండ్ జ్యుయలరీ సెంటర్ ను అధ్యయనం చేశామని, త్వరలో ఆ సంస్థ అధికారులను రాష్ట్రానికి ఆహ్వానించి, వారి సూచనలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 7ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ కోరారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను కేంద్రప్రభుత్వ జాబ్ పోర్టల్ తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గుమ్మళ్ల దినేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఇమ్మని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు



**జగ్గయ్యపేట,అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టణంలో కోదాడ రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి మిసైల్ మ్యాన్‌గా భారత రాష్ట్రపతిగా ఎన్నో సేవలందించారని విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అట్టడుగు స్థాయి నుంచి భారత రాష్ట్రపతిగా, అద్భుత శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతకు బోధించిన మహా స్వప్నికుడు అబ్దుల్ కలాం అన్నారు. గొప్ప సంపద జ్ఞానం గొప్ప ఆయుధం ఓపిక గొప్ప రక్షణ నిజాయితీ మంచి ఔషధం నవ్వు, మన జననం ఓ సాధారణమైనదే కావచ్చు కానీ మన మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండాలి అని వారి మాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వట్టేం మనోహర్, వర్క్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జుబేరు,విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబురి రవి,రాష్ట్ర ఎస్టీ సేల్ ఉపాధ్యక్షులు బద్దు నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ చాపల వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ట్రస్ట్ బోర్డ్ నెంబర్ డి వెంకటేశ్వరరావు, ముచ్చింతాల శీను, ఆర్.ఉపేందర్ రెడ్డి, మెట్టు ఏడుకొండలు, వేముల విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## వైసీపీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని నేటి యువతకు అబ్దుల్ కలాం చరిత్ర మార్గదర్శకమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, రేపల్లె శ్రీనివాసరావు, గాజులు జయ గోపాల్, నజీర్ భాష, చింతలపూడి బాలు, మాజీ సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు కార్యాలయంలో..



**కంచికచర్ల అక్టోబరు 15 మేజర్ న్యూస్ :** మన దేశం అణు వైజ్ఞానిక రంగంలో విప్లవాత్మక మార్పులతో ఎంతో ఖ్యాతిని సాధించి విశ్వవ్యాప్తంగా వెలు గొందిన మహనీయులు ఏపిజే అబ్దుల్ కలాం అని నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఉద్ఘాటించారు. స్థానిక జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు కార్యాలయంలో మంగళవారం అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తంబళ్లపల్లి రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం భారతక్షిపని రంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. అలాగే ఆయన రాష్ట్రపతిగా దేశా నికి అందించిన సేవలు చిరస్మరణీ యమన్నారు. ముం దుగా భారతర త్న అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులతో కలిసి మండల పరిషత్ ఉన్నత పాఠశాల సత్రం బడిలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల జనసేన అధ్యక్షుడు నాయిని సతీష్, కంభంపాటి తిరుమలరావు, పెద్దినీడి హరి, జెర్రిపోతుల చంటి బాబు, చిన్నంశెట్టి బాలా జీ, పుప్పాల వేణు, కొఠారి దేవేంద్ర, ముత్యల రోజా రమణి, కంభంపాటి రమాదేవి, కొమ్మా నరేష్,పసుపులేటి గోపి, కోన సుబ్బు జనసేన పార్టీ జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్‌కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య





**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ. భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞ పాటవాలతో భారతదేశపు మిస్పైల్ మ్యాన్ గా పేరుపొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అని ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు,గొట్టే నాగరాజు, సామినేని మనోహర్, పొట్టపొంగు బాబురావు,పూసల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, నాయకులు పి.ఎం.ఎస్.ఆర్ బాబ్జి, షేక్ అక్బర్, కాశినీడి బుజ్జిబాబు, గింజుపల్లి కృష్ణ, నంద్రు ప్రసాద్, పల్లె కంటి దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, బోదాటి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** క్షిపణి పరిశోధన రంగంలో భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లిన గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం గాంధీ క్షేత్రంలో భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి క్షిపణి శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం అందించిన అత్యున్నత సేవలు యువతకు, విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖరరావు, తుర్లపాటి రామ్మోహనరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, టీడీపీ, జనసేన నాయకులు బండే రాఘవ, మెగావత్ గోపి, అడపా వెంకటేశ్వరరావు, కొట్టే విజయ్, యలవర్తి చిన్నా, మొగల్ మురాద్ బేగ్, కంచర్ల ఆనంద్, గరికపాటి హరి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్‌కు నివాళులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాజీ రాష్ట్రపతి డా. ఎపిజె అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భముగా ఘన నివాళులర్పించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలోని డా. ఎపిజె అబ్దుల్ కలామ్ సెంట్రల్ లైబ్రరీ లో ఆయన చిత్రపటానికి విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎంవి బాసవేశ్వర్ రావు, ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, కంప్యూటర్ సైన్స్ డీన్ ఆచార్య సుందర కృష్ణ, ఆచార్య, ఆచార్య దిలీప్, సహా ఆచార్యులు డా.బ్రహ్మచారి, డా.ఎం కోటేశ్వరరావు, సహాయ ఆచార్యులు డా. సుశీల, డా. సురేష్, డా.అనిల్, డా. కిషోర్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భముగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.

## డిస్లెక్షియా గురించి అవగాహన పెంచాలి




**కోడూరు, మేజర్ న్యూస్ :** మండలస్థాయిలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో డిస్లెక్షియా గురించి విద్యార్థుల్లో అవగాహన పెంచడం కోసం మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పేరెంట్స్ టీచర్స్ ఐఆర్టి రంగాదేవి పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999